# ఇండియన్ ఎకానమీ

## జాతీయాదాయం

ఒక సంవత్సరంలో ఉత్పత్తయిన అంతిమ వస్తుసేవలను మార్కెట్ ధరలతో గుణిస్తే వచ్చేది జాతీయాదాయం.

### ప్రముఖ నిర్వచనాలు

★ 'శ్రమ, మూలధనం, ప్రకృతి వనరులతో ఉత్పత్తి చేసిన నికర వస్తువుల మొత్తం' – **మార్షల్**

★ 'అంతిమ వినియోగదారులు అనుభవించిన వస్తు సేవల మొత్తం' – **ఫిషర్**

★ 'నిర్ణీత కాలంలో జరిగిన ఒక వస్తు ఉత్పత్తిని రెండు సార్లు లెక్కించకుండా, అన్ని వస్తువులు, సేవల అంతిమ విలువల మొత్తం' **– జాతీయాదాయ అంచనాల కమిటీ**

★ 'ఒక సంవత్సరంలో ఉత్పత్తి కారకాల ఆదాయాలైన బాటకం, వేతనాలు, వడ్డీలు, లాభాల మొత్తం' – **CSO**

### భావనలు

1. **స్థూల జాతీయ ఉత్పత్తి/ ఆదాయం (GNP)**

ఒక సంవత్సరంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవల మొత్తాన్ని మార్కెట్ ధరలతో హెచ్చిస్తే వచ్చే దాన్ని స్థూల జాతీయ ఉత్పత్తి/ ఆదాయం అంటారు.

GNP లో కింది అంశాలు ఉంటాయి.

a) వినియోగ వస్తువుల విలువ (C)

b) పెట్టుబడి/ మూలధన వస్తువుల విలువ (I)

c) ప్రభుత్వ వ్యయం (G)

d) నికర విదేశీ ఆదాయం (X-M)

e) నికర విదేశీ ఆదాయం బదిలీ (R-P)

★ స్థూల జాతీయ ఆదాయంలో స్థిర మూలధన వినియోగం/ తరుగుదల (D) కలిసి ఉంటుంది.

2) **నికర జాతీయ ఉత్పత్తి** (NNP)

స్థూల జాతీయ ఉత్పత్తి నుంచి తరుగుదల తీసివేస్తే నికర జాతీయ ఉత్పత్తి వస్తుంది.

NNP = GNP – D

3) **స్థూల దేశీయ ఉత్పత్తి (GDP)**

★ దేశంలోని భౌగోళిక ప్రాంతంలో ఉత్పత్తి అయిన వస్తుసేవల మొత్తాన్ని స్థూల దేశీయ ఉత్పత్తి అంటారు.

★ స్థూల జాతీయ ఉత్పత్తి నుంచి విదేశాల నుంచి వచ్చే నికర విదేశీ ఆదాయం (NIFA) తీసివేస్తే వచ్చేది స్థూల దేశీయ ఉత్పత్తి.

(GDP = GNP – NIFA)

4) **నికర దేశీయ ఉత్పత్తి (NDP)**

స్థూల దేశీయ ఉత్పత్తి నుంచి తరుగుదల తీసివేస్తే మిగిలేది నికర దేశీయ ఉత్పత్తి (NDP) అంటారు.

(NDP = GDP – D)

5) ఉత్పత్తి కారకాల దృష్ట్యా నికర జాతీయాదాయం (NNPat FC) = దీన్నే జాతీయాదాయం అంటారు.

6) **తలసరి ఆదాయం (PCI)**

★ జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది.

★ ఇది ఒక దేశం సగటు ఆదాయాన్ని తెలుపుతుంది.

PCI = జాతీయాదాయం/ జనాభా

7) **తలసరి ఆదాయం వృద్ధి రేటు**

జాతీయాదాయం వృద్ధిరేటు, జనాభా వృద్ధి రేటు మధ్య ఉన్న తేడాను తలసరి ఆదాయం వృద్ధిరేటు అంటారు.

(తలసరి ఆదాయ వృద్ధిరేటు = జాతీయ ఆదాయ వృద్ధిరేటు – జనాభా వృద్ధి రేటు)

8) **నామమాత్రపు/ ప్రస్తుత ధరల్లో జాతీయాదాయం**

★ జాతీయాదాయాన్ని/ ఉత్పత్తిని ప్రస్తుత ధరల్లో లెక్కించగా వచ్చేది.

9) **స్థిర ధరలు/ వాస్తవ/ నిజ ఆదాయం**

జాతీయాదాయం/ ఉత్పత్తిని, ఏదైనా ఆధార సంవత్సరం ధరలతో లెక్కిస్తే వచ్చేది నిజ ఆదాయం (Real NI).

10) **మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల ఆదాయాలు**

a) మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం = ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఆదాయం + పరోక్ష పన్నులు – సబ్సిడీలు.

b) ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఆదాయం = మార్కెట్ ధరల ఆదాయం – పరోక్ష పన్నులు + సబ్సిడీలు

**జాతీయాదాయ అంచనా పద్ధతులు:**

జాతీయాదాయాన్ని 3 రకాలుగా అంచనా వేస్తారు.

1) **ఉత్పత్తి మదింపు పద్ధతి**

★ దేశంలో సంవత్సరంలో అన్ని రంగాల ఉత్పత్తి విలువ ఆధారంగా జాతీయాదాయాన్ని లెక్కించే పద్ధతి.

★ దీన్నే ఉత్పత్తి సేవా/ ఇన్వెంటరీ/ విలువ చేర్చిన పద్ధతి అంటారు.

2) **ఆదాయ మదింపు పద్ధతి**

★ ఉత్పత్తిలో పాల్గొనే ఉత్పత్తి కారకాల ఆదాయాలైన బాటకం, వేతనం, వడ్డీ, లాభాలు, రాయల్టీల మొత్తాన్ని కలుపుతూ జాతీయాదాయాన్ని లెక్కించే విధానాన్ని ఆదాయ మదింపు పద్ధతి అంటారు.

★ ఈ విధానాన్ని కారకాల చెల్లింపు/ వాటాల పంపిణీ పద్ధతి అంటారు.

3) **వ్యయ మదింపు పద్ధతి**

★ దేశంలోని వ్యక్తులు/ కుటుంబాలు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు ఒక సంవత్సరంలో చేసిన ఖర్చులు/ వ్యయాల ఆధారంగా జాతీయాదాయాన్ని లెక్కించే విధానాన్ని వ్యయ మదింపు పద్ధతి అంటారు.

## జాతీయాదాయ గణన సమస్యలు

1. జాతీయాదాయం – నిర్వచనాలు
2. రెండుసార్లు లెక్కించడం
3. నల్లధనం
4. అంతిమ వస్తుసేవల నిర్ణయం
5. గణాంకాల్లో విశ్వసనీయత లేకపోవడం
6. ద్రవ్యోల్బణం
7. ఖాతాలు నిర్వహించకపోవడం
8. ప్రతిఫలాలు చెల్లించని సేవలు
9. ప్రభుత్వ మిలటరీ, పోలీస్ సేవలు

## జాతీయాదాయం – నిర్ణయించే అంశాలు

1. సహజ వనరులు
2. మానవ వనరులు
3. మూలధనం
4. సాంకేతిక పరిజ్ఞానం
5. ప్రభుత్వ విధానాలు
6. అవస్థాపన
7. IT రంగం
8. రాజకీయ విధానాలు

## భారతదేశం – జాతీయాదాయ అంశాలు

★ భారత్‌లో జాతీయాదాయాన్ని మొట్టమొదట 1867 – 68 సంవత్సరానికి దాదాభాయ్ నౌరోజీ లెక్కించారు. (తలసరి ఆదాయం రూ. 20)

★ నౌరోజీ 'పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' అనే గ్రంథాన్ని రచించారు.

★ దేశంలో జాతీయాదాయాన్ని తొలిసారి శాస్త్రీయంగా అంచనా వేసింది వి. కె. ఆర్. వి. రావు.

★ జాతీయాదాయ అంచనాల కమిటీ (1949) అధ్యక్షుడిగా పి. సి. మహలనోబిస్‌ను నియమించారు. దీనిలో వి. కె. ఆర్. వి. రావు, గాడ్గిల్ సభ్యులుగా ఉన్నారు.

★ ఈ కమిటీ సిఫారసుల మేరకు కేంద్ర గణాంక సంస్థను (CSO) 1951లో ఏర్పాటు చేశారు.

★ ప్రస్తుతం జాతీయాదాయాన్ని CSO లెక్కిస్తుంది.

★ NI లెక్కింపునకు మొదటగా తీసుకున్న ఆధార సంవత్సరం 1948 – 49.

★ ప్రస్తుత ఆధార సంవత్సరం 2011 – 12.

★ జాతీయ గణాంక దినోత్సవాన్ని పి. సి. మహలనోబిస్ జన్మదినమైన జూన్ 29న నిర్వహిస్తున్నారు.

## జాతీయాదాయ లెక్కింపులో ప్రధాన రంగాలు

1. **ప్రాథమిక రంగం:**

దీనిలో వ్యవసాయం, పంటలు, అడవులు, చేపలు, గనులు, తవ్వకం లాంటి రంగాలు ఉంటాయి.

2. **ద్వితీయ రంగం:**

విద్యుత్, పరిశ్రమలు, నీటిసరఫరా, గ్యాసు, నిర్మాణం లాంటి రంగాలు ఉంటాయి.

3. **తృతీయ రంగం:**

వర్తకం, హోటళ్లు, రెస్టారెంట్లు, రవాణా, నిల్వ, రైల్వేలు, రియల్ ఎస్టేట్, వృత్తి సేవలు, వ్యక్తి, ప్రభుత్వ, వృత్తి సంబంధిత సేవలు ఉంటాయి.

## భారత్ – తలసరి ఆదాయాలు

**ప్రస్తుత ధరలు**

2016 – 17 – రూ. 1,03,870

2017 – 18 – రూ. 1,12,764

**స్థిర ధరలు**

2016 – 17 – రూ. 82,229

2017 – 18 – రూ. 86,689

www.eenadupratibha.net

**జాతీయాదాయం – రంగాలవారీ వాటాలు**

| సంవత్సరం | వ్యవసాయ రంగం | పారిశ్రామిక రంగం | సేవా రంగం |
|---|---|---|---|
| 2015-16 | 17.5 | 29.6 | 52.9 |
| 2016-17 | 17.3 | 29.2 | 53.6 |

| **రంగాలు** | **వృద్ధి రేట్లు (2017–18)** |
|---|---|
| వ్యవసాయ రంగం | 5.3 |
| పారిశ్రామిక రంగం | 7.6 |
| సేవా రంగం | 12.2 |
| GVA | 9.6% |

| **తలసరి ఆదాయ** | **వృద్ధి రేట్లు** |
|---|---|
| 2017 – 18 | 5.4 (స్థిర) |
| | 8.6 (ప్రస్తుత) |

**స్థూల దేశీయ ఆదాయం – అంశాలు**

1) GDP ⟶ 2016 – 17 ⟶ 152.5 లక్షల కోట్లు (ప్రస్తుత ధరలు)

121.6 లక్షల కోట్లు ⟶ (స్థిర ధరలు)

2) **GDP వృద్ధిరేటు – (స్థిర ధరలు)**

| | |
|---|---|
| 2016 -17 | 7.1% |
| 2017-18 | 6.5% |

★ **స్థూల స్థిర మూలధన కల్పన రేటు (2015 – 16)**

| | |
|---|---|
| ప్రభుత్వ రంగం | 7.4 |
| ప్రైవేటు రంగం | 21.9 |
| మొత్తం | 29.3 |

★ **స్థూల దేశీయ పొదుపు (2015 – 16)**

| | |
|---|---|
| గృహ రంగం | 19.2% |
| ప్రైవేట్, కార్పొరేట్ | 11.9% |
| ప్రభుత్వం | 1.3% |
| మొత్తం | 32.3% |

**జాతీయాదాయ గణన ప్రాధాన్యం**

★ ఆర్థిక వ్యవస్థ వృద్ధి అంచనా

★ వివిధ రంగాల సాపేక్ష వృద్ధి

★ ఆర్థిక సమస్యల అధ్యయనం

★ బడ్జెట్ తయారీ

★ ప్రణాళికలు, విధానాల తయారీ

★ ప్రాంతీయ, ఆదాయ అసమానతలు

★ వనరుల కేటాయింపు, వినియోగం

★ జీవన ప్రమాణ స్థాయి

## నమూనా ప్రశ్నలు

**1.** భారతదేశ జాతీయాదాయం 2017 – 18 ప్రకారం (ప్రస్తుత ధరల్లో) ఎంత?

1) రూ. 1,12,764 2) రూ. 1,03,870 3) రూ. 82,229 4) రూ. 86,689

**2.** కిందివాటిలో వాస్తవం ఏది?

a) NNP = GNP – D b) GDP = GNP – NIFA

c) NDP = GDP – D d) GNP = GDP – D

1) a, b 2) b, c 3) a, b, c 4) b, c, d

**3.** కిందివాటిలో నికర దేశీయాదాయాన్ని తెలిపేది?

1) GDP – D 2) GNP – D 3) NDP – D 4) GDP + D

**4.** తలసరి ఆదాయాన్ని తెలిపే సమీకరణం ఏది?

1) జాతీయాదాయం × జనాభా 2) జాతీయాదాయం ÷ జనాభా

3) జాతీయాదాయం – జనాభా 4) జాతీయాదాయం + జనాభా

**5.** జాతీయాదాయాన్ని లెక్కించే పద్ధతి ఏది?

1) ఆదాయం 2) వ్యయం 3) ఉత్పత్తి 4) అన్నీ

**6.** జాతీయాదాయంలో ప్రాథమిక రంగం వాటా ఎంత? (2016 – 17)

1) 17.3% 2) 29.2% 3) 53.6% 4) 15.6%

**7.** జాతీయాదాయంలో పారిశ్రామిక రంగం వాటా? (2016 – 17)

1) 19.2% 2) 29.2% 3) 14.1% 4) 44.6%

**8.** 2017 – 18లో దేశ తలసరి ఆదాయ వృద్ధిరేటు ఎంత? (స్థిర ధరల్లో)

1) 8.6% 2) 5.4% 3) 11.2% 4) 10.11%

**9.** తృతీయ రంగంలో ఉన్న ఉపరంగం ఏది?

1) వర్తకం 2) హోటళ్లు 3) రియల్ ఎస్టేట్ 4) అన్నీ

**10.** ఉత్పత్తి కారకాల ఆదాయాలే జాతీయాదాయంగా నిర్వచించింది?

1) CSO 2) NSSO 3) RBI 4) SBI

## సమాధానాలు

1-1; 2-3; 3-1; 4-2; 5-4; 6-1; 7-2; 8-2; 9-4; 10-1.

రచయిత: దాసరి రాజేందర్